## Chief Patron

**శ్రీమతి ఏ. శ్రీదేవసేన,** ఐ.ఏ.ఎస్.
కమీషనర్, కళాశాల విద్య, తెలంగాణ ప్రభుత్వం.

## Patrons

**ప్రొ. డి.ఎస్.ఆర్. రాజేంద్ర సింగ్**
సంయుక్త సంచాలకులు-I

**ప్రొ. పి. బాల భాస్కర్**
సంయుక్త సంచాలకులు-II

## Seminar Director

**కెప్టెన్ డా. మడుగు విజయ్ కుమార్**
ప్రిన్సిపాల్

## Convenor

**డా. రాపోలు శ్రీనివాస్**

## Co-Convenor

**డా. ఎన్. దీపిక**

## Organising Secretary

**శ్రీ సి.వి. లక్ష్మీనారాయణ**

**జానపద కళల పునరుజ్జీవనం-సమాలోచన**
Group chat invite

WhatsApp
ఈ క్రింది లింక్ ద్వారా వాట్సాప్ గ్రూపులో చేరండి.
https://chat.whatsapp.com/CRCK5EaZ2rp2nstnsMM6tj?mode=ac_t

ఈ Google form Link ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోగలరు.
https://forms.gle/W3QBV2r9HHgnHLii8

**రిజిస్ట్రేషన్ రుసుము:**
అధ్యాపకులకు రూ. 300/-
పరిశోధక విద్యార్థులకు రూ. 200/-

ఈ QR Code ద్వారా అమౌంట్ చెల్లించగలరు

Scan to pay with any UPI app
State Bank of India 4933
UPI ID: varadhavenu@oksbi

## Organising Committee

- **ప్రొ. టి. రాజశేఖర్,** HoD, English
- **శ్రీమతి ఇ. రత్న కళ్యాణి,** Associate Prof. of English
- **శ్రీ ఎల్. జ్యోతి,** Associate Prof. of English
- **డా. జె. గంగాధర్,** HoD, Hindi & Arabic
- **డా. అజయ్ వాఘ్మరె,** IQAC Member, Asst. Prof. of Hindi
- **డా. డి. పద్మజ,** HoD, Sanskrit
- **డా. వి. వేణు,** Lecturer in Telugu
- **డా. ఎం.డి. సైఫుద్దీన్,** Lecturer in English
- **శ్రీమతి టి. శైలజ,** Lecturer in English
- **శ్రీమతి ఎస్. సింధుజ,** Lecturer in English
- **శ్రీమతి కె. స్వాతి,** Lecturer in English
- **శ్రీమతి ఎన్. నిర్మల,** Lecturer in Sanskrit
- **డా. సోహెల్ అహ్మద్,** Lecturer in Arabic
- **డా. జి. ఆధాము,** Lecturer in Political Science
- **శ్రీ పి. రమేష్,** Superintendent

## Technical Support

- **శ్రీమతి ఏ.హెచ్. బాలశ్రీ,** Factly of Comp. Sci.
- **శ్రీమతి వి. స్వప్న,** Factly of Comp. Sci.
- **శ్రీమతి సిహెచ్. ప్రభాదేవి,** Factly of Comp. Sci.
- **శ్రీ సిహెచ్. మధుసూదన్,** Factly of Comp. Sci.
- **శ్రీ ఎం. ప్రదీప్ కుమార్,** Factly of Comp. Sci.
- **శ్రీ జె. మహేష్,** Factly of Comp. Sci.

## Advisory Committee

- **శ్రీ పి. సత్యనారాయణ రెడ్డి,** Vice-Principal, Academic Co-ordinator & HoD, Maths
- **డా. కలువల శ్రీనివాస్,** Vice-Principal & HoD, Economics
- **ప్రొ. సిహెచ్. భిక్షపతి,** HoD, Political Science
- **ప్రొ. గోవింద్ విఠల్‌రావు దేశ్‌ముఖ్,** HoD, History
- **డా. వి. రవికుమార్,** HoD, Public Administration
- **డా. హెచ్. నర్సింహులు,** HoD, Commerce
- **డా. పి. రవిచంద్ర,** HoD, Computer Science
- **డా. కడారి శ్రీనివాస్,** Co-ordinator, TSKC
- **శ్రీ ఎస్. శ్రీనాథ్ పటేల్,** HoD, Zoology
- **ప్రొ. ఇ.ఎం. సునిత,** HoD, Botany
- **శ్రీ చింతా ముత్తయ్య,** HoD, Chemistry
- **శ్రీమతి చెన్నూరి అరుణ,** HoD, Physics
- **డా. సి. రాజేశ్వర్,** HoD, Business Management
- **శ్రీమతి ఏ. సూర్య కుమారి,** IQAC Co-ordinator & Asst. Prof. of Chemistry
- **డా. పి. బాల స్వామి,** CoE & Asst. Prof. of Chemistry
- **డా. వి. మనోజ్ కుమార్,** NCC Officer & Asst. Prof. of Chemistry
- **శ్రీమతి వి. ఉమ,** NSS Officer & Lecturer in Zoology
- **శ్రీ పి. గిరిధర్,** Co-ordinator, AEDP CELL & Associate Prof. of Commerce
- **శ్రీ ఎం. పండరీనాథ్,** Convenor, Equal Opportunity Cell & Lecturer in Economics
- **శ్రీమతి జె. నాగరత్నం,** Convenor, Arts Club & Lecturer in Political Science



# ఆహ్వానము

## బాబు జగ్జీవన్ రామ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్)
### నారాయణగూడ - హైద్రాబాద్
### తెలుగు విభాగం
మరియు
### సి.పి. బ్రౌన్ అకాడమి, హైద్రాబాద్
సంయుక్త నిర్వహణలో

# తెలంగాణ జానపద కళల పునరుజ్జీవనం - సమాలోచన
## అంతర్జాతీయ సదస్సు *(Blended Mode)*

| తేది | వేదిక |
| --- | --- |
| 15 అక్టోబర్ 2025 | కళాశాల సమావేశ మందిరం |



## కళాశాల పరిచయం

బిజెఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) భారత మాజీ ఉపప్రధాని శ్రీ బాబూ జగ్జీవన్ రామ్ గారి ఆశయాల సాధన కోసమై బిజెఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ – హైద్రాబాద్ వారిచే 1974లో ప్రారంభించబడింది. 1989లో అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తమ ఆధీనంలోకి తీసుకుంది. ఈ కళాశాల ఉస్మానియా విశ్వవిద్యాలయం అనుబంధ ప్రభుత్వ కళాశాలగా ఉంది. ఈ కళాశాల విఠల్వాడి, నారాయణగూడలో బస్సు, మెట్రో ట్రెయిన్ రవాణా సదుపాయాలతో విద్యార్థులకు అత్యంత అనుకూలంగా ఉంది. ఈ కళాశాలలో ప్రస్తుతం 2900 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. బి.ఎ., బి.కాం, బి.బి.ఎ., బి.ఎస్సీ లైఫ్‌సైన్స్, బి.ఎస్సీ ఫిజికల్ సైన్సెస్ మరియు ఎఇడిపి ప్రోగ్రామ్స్ విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయి. 2022 సంవత్సరంలో B++(2.91) NAAC అటానమస్ గ్రేడ్‌ను సాధించింది. హైదరాబాద్ నగరం నడిబొడ్డున ఉన్న ఈ కళాశాలలో తెలంగాణలోని అన్ని జిల్లాల విద్యార్థులు దోస్త్ ద్వారా ప్రవేశం పొందుతూ ఉంటారు. గత యాభై సంవత్సరాలుగా ఈ కళాశాలలో విద్య నభ్యసించిన యువత విద్యావేత్తలుగా, అడ్వకేట్లుగా, రాజకీయ నాయకులుగా, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులుగా, వివిధ దేశాలలో అనేక ఉద్యోగాలలో రాణిస్తున్నారు.

## తెలుగుశాఖ పరిచయం

తెలుగుశాఖ కళాశాల ఆవిర్భావం నుండి (1974) ఉంది. ప్రస్తుతం తెలుగుశాఖలో పి.హెచ్.డి.పట్టాలు పొంది, ఉత్తమ అధ్యాపకులుగా గుర్తింపు పొంది, అపార బోధనానుభవం కలిగిన అధ్యాపకులు ఉన్నారు. వీరు పరిశోధక విద్యార్థులకు సూపర్ వైజర్లుగా, పండితులుగా, సాహితీవేత్తలుగా పేరొంది, విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందిస్తూ వారిని సాహితీవేత్తలుగా, పరిశోధకులుగా, ఉత్తమ పౌరులుగా తయారు చేస్తున్నారు. విద్యా బోధనతోపాటు పలు సాహితీ సాంస్కృతిక సదస్సులను నిర్వహించి విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను వెలికితీయడమే కాకుండా సాహిత్యం పట్ల అభిరుచిని, ఆసక్తిని పెంపొందిస్తున్నారు. తద్వారా విద్యార్థులు రచనా వ్యాసంగంలో ప్రవేశించి మంచి రచయితలుగా, కవులుగా రూపొందుతున్నారు. విద్యార్థులకు జానపద కళలపై సంపూర్ణ అధ్యయనం, పరిశోధనాత్మక దృక్పథాన్ని అలవర్చుటకు 'తెలంగాణ జానపద కళల పునరుజ్జీవనం – సమాలోచన' అనే ఈ అంతర్జాతీయ సదస్సును నిర్వహిస్తున్నాము.

## జానపద కళల సౌందర్యం

తెలంగాణ జానపద కళలు మన సమాజపు సాంస్కృతిక జీవనాడి. అవి స్థానిక భాష, సాంస్కృతిక పరిరక్షణకు, గ్రామీణుల జీవన శైలికి అద్దం పడతాయి. మన సంస్కృతి ఆత్మను ప్రతిబింబించే ఈ కళలు కాలక్రమేణా లుప్తమవుతున్నాయి.

ఈ కళలను పునరుద్ధరించడం ద్వారా కొత్త తరానికి మన మూలాలను తెలియజేయవచ్చు. జానపద కళలకు సమాజంలో ఎంతో ప్రాధాన్యత ఉంది. వీటివల్ల మన ప్రాచీన సంస్కృతి, జీవనవిధానం, భావోద్వేగాలు, విలువలు తరతరాలకు సంక్రమిస్తాయి. యక్షగానాలు, బుర్రకథలు, హరికథలు, తోలుబొమ్మలాటలు, కోలాటాలు, బతుకమ్మలాట, గంగిరెద్దులాట మొదలైన జానపద కళలు గ్రామీణ ప్రజల జీవనశైలిని, వారి అనుభూతులను ప్రతిబింబిస్తాయి. పండుగలు, ఉత్సవాలు, ధార్మిక సంబంధమైన సంబరాల్లో జానపద కళల ప్రాముఖ్యత కనిపిస్తుంది. గ్రామీణులు కళాకారులను, ఆయా కళారూపాలను ఆదరించడం వల్ల వారితో సామాజిక అనుబంధం పెరుగుతుంది. జానపద కళలు మన ఆచార సంప్రదాయాలను, విశ్వాసాలను, భావితరాలకు అందుబాటులోకి తెస్తాయి. ఈ కళలు ప్రజల సంస్కృతిని, ప్రకృతిపై ప్రేమను, మానవీయతను చాటుతాయి. ఇవి ప్రజలకు వినోదాన్నివ్వడమే కాకుండా విజ్ఞానాన్ని ప్రసాదిస్తాయి. వీటి ద్వారా జీవనానుభవాలు, నైతికత, సామాజిక సందేశాలు సమాజానికి చేరుతాయి. ప్రస్తుత సామాజిక మాధ్యమాలైన రేడియో, టెలివిజన్, సినిమా, చరవాణి, అంతర్జాల ప్రభావంతో జానపదకళలు కనుమరుగవుతున్నాయి. ఈ మాధ్యమాలు రాకముందు ప్రజలకు విజ్ఞాన, వినోద సాధనాలు జానపద కళలే. ఆధునిక సాంకేతిక విజ్ఞానం వల్ల జానపద కళలు అంతరించి పోకుండా, మన వారసత్వ సంపదగా భద్రపచాల్సిన బాధ్యత అందరిపైన ఉంది. నేటి యువతరం ఈ కళల విలువను తెలుసుకుని, వాటిని సజీవంగా ఉంచడం, భావితరాలకు పరిచయం చేయడం ఎంతో అవసరం.

### ఉద్దేశాలు

- వివిధ సాహితీ, సాంస్కృతిక, స్వచ్ఛంద సంస్థలను, కవులను, కళాకారులను, విద్వాంసులను, రచయితలను, పండితులను, మేధావులను ఒకే వేదిక మీదికి తీసుకురావడం.
- తెలంగాణ జానపద కళలపై జరిపే మేధావుల చర్చలు ఈ కళల పునర్వి కాసానికి దోహదపడే విధంగా చేయడం.
- జానపద కళలను పరిరక్షిస్తున్న అంతర్జాతీయ సంస్థలు చేస్తున్న కృషిని వెలికితీయడం.
- జానపద కళల ప్రాధాన్యత, వివిధ దేశీ, శాస్త్రీయ కళారూపాలను గుర్తించి, వాటి చారిత్రక నేపథ్యాన్ని అర్థం చేసుకోవడం.
- అంతరించిపోతున్న కళల పరిరక్షణకు మార్గాలను అన్వేషించడం.
- సాంస్కృతిక వారసత్వాన్ని ప్రోత్సహించడం, తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబింపజేయడం.
- ఈ కళలను ప్రదర్శించే కళాకారులు ఎదుర్కొంటున్న ఆర్థిక, సామాజిక సమస్యలను గుర్తించడం, సమస్యల పరిష్కార మార్గాలను సూచించడం.
- కళలపట్ల, కళాకారులపట్ల అభిమానం ఏర్పరచడం.
- కళాకారుల ప్రతిభానైపుణ్యాలను ప్రభుత్వం గుర్తించి తగు ప్రోత్సాహకాలనిచ్చే విధంగా చేయడం.
- జానపద కళల సర్వతోముఖాభివృద్ధికి దోహదపడుతూ, వీటికి ప్రపంచస్థాయి గుర్తింపు తీసుకురావడమే ప్రధాన ఉద్దేశం.

## పత్ర సమర్పణకు ఉపశీర్శికలు

- జానపద కళలు – చారిత్రక నేపథ్యం – వికాసం
- తెలంగాణ జానపద కళల వైవిధ్యం – పరిచయం
- జానపద కళారూపాల చరిత్ర – కాలానుగుణ మార్పులు
- గ్రామీణాభివృద్ధిలో జానపద కళల స్థానం
- మాధ్యమాల ద్వారా జానపద కళల పరిరక్షణ, ప్రచారం
- భావితరాలకు జానపద కళల ఔన్నత్యం
- జానపద కళలు – తెలంగాణ ప్రజల సాంస్కృతిక వికాసం
- జానపద కళలు – సామాజిక చైతన్యం
- జానపద కళాకారుల స్థితిగతులు – ఆదరణ – పరిరక్షణ చర్యలు
- జానపద కళలు – ప్రపంచీకరణ ప్రభావం
- పురాణ ఇతిహాసాలలో జానపద కళలు
- జానపద కళాకారులు ఎదుర్కొంటున్న సవాళ్ళు
- జానపద కళలు – భక్తి ప్రబోధం
- జానపద కళలు – నైతిక, ఆధ్యాత్మిక సందేశాలు
- జానపద కళలు – మహిళా కళాకారులు
- జానపద కళలు – స్థానిక కళారూపాలు
- జానపద కళలు – వివిధ సంస్థల కృషి
- జానపద కళలు – జాతీయ అంతర్జాతీయ ప్రాతినిధ్యం–పురోగతి (UNESCO)
- జానపద కళలు – ప్రపంచ మేధో సంపంత్తుల పరిరక్షణ (WIPO) కృషి
- జానపద కళలు – చలన చిత్రరంగంలో వాటి ప్రాధాన్యత.
- జానపద కళలు – ప్రసార మాధ్యమాల కృషి
- జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో జానపద కళల ఆదరణ, భౌగోళిక గుర్తింపు

ఇవి సదస్సులో విశ్లేషించే సమగ్ర దృష్టికోణాలు. ఈ కళలు తెలంగాణ జానపద కళల వైవిధ్యాన్ని, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబిస్తాయి. ఈ ఉప శీర్షికల ఆధారంగా మొదటగా సంక్షిప్త పత్రాన్ని సెప్టెంబర్ 30 వరకు, పూర్తి పత్రాన్ని అక్టోబర్ 5 వరకు సమర్పించగలరు. ఈ పరిశోధన పత్రాలను telugusseminarbjrgdc2025@gmail.com ఈ–మెయిల్‌కు, పేజీమేకర్‌లో అను 7.0 ప్రియాంక 16 ఫాంట్లో డిటిపి చేసి 5 లేదా 6 పేజీలలో పంపగలరు. కీలక పదాలు, ఆధార గ్రంథాలు తప్పనిసరిగా పేర్కొనాలి. ఈ వ్యాసాలను ISSN నెంబర్‌తో Peer Reviewed Journal పుస్తక రూపంలో తీసుకురావడం జరుగుతుంది.